మనం
కడప | అన్నమయ్య



# తెలుగుదేశంపార్టీ కార్యకర్తల సమస్యలన్నీ పరిష్కారం చేస్తాం

**జోనల్ ఇంచార్జీ సత్య, టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్‌బాబు**



పెనగలూరు(ఆగస్టు 8),మనంన్యూస్:తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల సమస్యలన్నీ వారం రోజుల లోపు పరిష్కారం చేస్తామని టీడీపీ జిల్లా జోనల్ ఇంచార్జీ సత్య, జిల్లా అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు, నియోజకవర్గ పరిశీలకులు నాగేశ్వర యాదవ్ తెలిపారు. శనివారం పెనగలూరు మండలంలో తెలుగుదేశం పార్టీ సమన్వయ సమావేశాన్ని టీడీపీ ఇంచార్జీ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యకర్తలు, నాయకులు తమ సమస్యలను పార్టీ పెద్దల దృష్టికి తీసుకువచ్చారు. వర్గాలు లేకుండా సమన్వయంతో పని చేసి పార్టీని ముందుకు తీసుకు వెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాసులు, ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీల ఎదుగుదలే - సమాజ ఎదుగుదల : తెలుగుదేశంపార్టీకి బీసీలే వెన్నెముక

**దాసరి సామాజికవర్గ సమావేశానికి హాజరైన నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**








రాజంపేట ఆగస్టు 8(మనం న్యూస్)
ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తూ,దాసరి సమాజం ఆర్థికంగా,రాజకీయంగా ఎదగడానికి తగిన చేయూతనందిస్తోందని నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు గారు పేర్కొన్నారు. శనివారం నాడు రాజంపేట పట్టణం,రామ్ నగర్ నందు పర్యటిస్తూ దాసరి కులస్తుల ఆత్మీయ సమావేశానికి చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నాయకత్వంలో సూపర్ సిక్స్ హామీల అమలుతోపాటు బీ.సీ సోదరుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అధేవిధంగా ఆయన మాట్లాడుతూ తిరుమల వెంకన్న సన్నిధిలో స్వామివారికి దీపం పెట్టేది దాసరి సామాజిక వర్గీయులైనని వారి ఎదుగుదలకు అన్ని విధాల చేయూతనందిస్తానని చమర్తి పునర్ఘటించారు. ముఖ్యంగా సమాజంలో పేదరికం దూరం కావాలంటే,యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి.అత్యధిక మంది యువతీ యువకులకు ఉపాధి కల్పించడం కోసమే నిరంతరం నారా లోకేష్ గారు కృషి చేస్తున్నారన్నారు.
కూటమి ప్రభుత్వంలో నారా లోకేష్ గారు కృషితో లక్షల కోట్ల పెట్టుబడులతో అనేక పరిశ్రమలు వస్తున్నాయని దీనివలన యువతకు అనేక మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చమర్తి తెలియజేశారు.అంతకుముందు దాసరి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట దాసరి సంక్షేమ సంఘం రాష్ట్ర డైరెక్టర్లు మారుబోయిన ఆనంద్/ గోవిందు సుబ్బయ్య/ కొండేటి ప్రేమ్ కుమార్/ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తుపాకుల అశోక్ / పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు / మార్కెట్ వైస్ చైర్మన్ చంగల్ రాయుడు / సొసైటీ చైర్మన్ ములుగురు సుబ్రహ్మణ్యం నాయుడు /కమ్మ సంఘం జిల్లా అధ్యక్షులు శివ నారాయణ చౌదరి / గౌరవ సలహాదారులు గుండా నర్సింలు /తుపాకుల సుబ్బరాయుడు/దాసరి సంక్షేమం పట్టణ అధ్యక్షులు తుపాకుల ఓబులేసు/తుపాకుల సురేష్ బాబు /గోవిందు గంగాధర్/ కొండేటి వెంకటేశ్వర్లు/గుండా నాగేశ్వరరావు/యువజన కమిటీ అధ్యక్షులు బాలాజీ/ హరి/ నాగేంద్ర పెద్ద ఎత్తున దాసరి సంఘం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

**25 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన జనసేన రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు**







నందలూరు ఆగస్టు 8(మనం న్యూస్) నందలూరు మండలం నల్లతిమ్మయ్యగారిపల్లి (ఎల్ఎం.పురం )ప్రాంతంలో నూతనంగా 25 లక్షల రూపాయలతో చేపడుతున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు శ్రీకారం చుట్టారు. రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధిని ప్రధాన లక్ష్యాలుగా ముందుకు సాగుతోందన్నారు. రాబోయే 30 సంవత్సరాల పాటు కూటమి ప్రభుత్వం కొనసాగితే ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రపంచ పటంలో రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావచ్చనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని శ్రీనివాసరాజు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి గ్రామానికి మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు రహదారుల నిర్మాణం, మరమ్మతులు, అభివృద్ధి పనులను నిరంతరం కొనసాగిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు గడికోట వెంకటసుబ్బారెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శివరామరాజు, కో ఆప్షన్ మాజీ సభ్యులు షబ్బీర్ అహమ్మద్, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, మాజీ ఎంపిటిసి మాడపూరి శ్రీరాములు,ఆకుల చలపతి..

**స్థానిక జనసేన నేతలు**

భారతాల ప్రశాంత్ (ఏఎంసీ డైరెక్టర్), సంద్రపల్లి కృష్ణయ్య, గొడ్డేటి నరేష్, రాయల వెంకటేష్, యామన వెంకటేష్, మిరియం శ్రీను, పోకూరి చిన్నయ్య, సంద్రపల్లి సుబ్బారాయుడు, సంద్రపల్లి వెంకట సుబ్బయ్య, పోకూరి పెంచలయ్య, మద్దిబోయిన నాగరాజు, ఈశ్వరయ్య, పోకూరి జ్ఞానేశ్వర్, అనమల మనీ, ఆవుల వేంకట సుబ్బయ్య, ఆవుల కృష్ణయ్య, సంద్రపల్లి నారాయణ, వినోద్ వర్మ, మామిళ్ళ రవి, అల్లం సుబ్రమణ్యం, లక్ష్మీ పతి రాజు, శ్రీనివాసరాజు, కుమార్, సుధాకర్, నారా యణ, మౌలా, సుమన్ రాజు, భాస్కర్, రామగోవింద రాజు, రామా శ్రీనివాస్, సలీం, శంకర్ రాజు, సాయి రాజు తదితరులు పాల్గొన్నారు.




# ఇంచార్జ్ కి తెలియకుండా ఇసుక దందా సాగుతుందా

**పార్టీ పెద్దలను ప్రశ్నించిన..క్లస్టర్ ఇంచార్జ్ రాజశేఖర్ నాయుడు**

చిట్వేలి ఆగస్టు 8 మనం న్యూస్ ప్రతినిధి: మండలంలో టిడిపికి చెందిన ఒక్కరు మాత్రమే రాత్రిపగలు తేడా లేకుండా ఇసుక దందా కొన సాగిస్తున్నారని, ఈదందా నియోజకవర్గ ఇంచార్జ్ కు తెలియకుండా సాగుతుందా అని మండల టిడిపి నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ పెద్దూరు గ్రామానికి చెందిన బుంగటావుల రాజశేఖర్ నాయుడు ప్రశ్నించారు. ఈ విషయమై జోనల్ కో ఆర్డినేటర్ దామాంచర్ల. సత్యకు ఆయన వ్రాతపూర్వకంగా పిర్యాదు చేసినట్లు తెలిపారు. స్థానిక ఆర్‌డబి అతిథిగృహంలో శనివారం పోలీసు పహారాలో విలేకరులను అనుమతించకుండా, పోలీసులకు అందిన జాబితాలో పేర్లు ఉన్న వారిని మాత్రమే అనుమతించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశనికి జోనల్ కో ఆర్డినేటర్ దామంచర్ల సత్య, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు, రైల్వేకోడూరు నియోజకవర్గ పరిశీలకులు నాగేశ్వర యాదవ్, నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశనికి మండలానికి చెందిన నియోజకవర్గ టిడిపి మాజీ ఇంచార్జ్ కస్తూరి విశ్వనాదం నాయుడు, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయులు, రాష్ట్ర ఖాధి గ్రామీణ పరిశ్రమల బోర్డు చేర్మెన్ కే కే. చౌదరి, పారిశ్రామిక వేత్త మాచినేని. విశ్వేశ్వర నాయుడు, టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం ఆధ్యక్షులు పంతగాని. నరసింహ ప్రసాద్ లు సమావేశానికి గైరు హాజరయ్యారు. మండలానికి చెందిన ప్రముఖులు లేకుండా సమావేశం నర్వహించడం బావ్యం కాదని చిట్వేలి మండల టిడిపి అధ్యక్షులు కాకర్ల నాగార్జున నాయుడు ఆధ్వర్యంలో సమావేశాన్ని బహిస్కరించారు.


# విలువలు, దేశసేవే విద్యకు మార్గదర్శకాలు కావాలి: వెంకయ్యనాయుడు

కడప ఆగస్టు 8 మనం న్యూస్ : విద్యను ఒక లక్ష్యంగా, విలువలతో కూడిన సేవా మార్గంగా చూడాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. విద్యార్థులు తమ విద్యా పరిజ్ఞానానికి సంస్కారం, విలువలు, నైతికత, క్రమశిక్షణ, తమ సంస్కృతిపై గౌరవాన్ని జోడించుకోవాలని సూచించారు. విదేశాలకు వెళ్లి విద్యను అభ్యసించి, సంపాదించవచ్చని.. అయితే మాతృభూమికి తిరిగి వచ్చి దేశసేవ చేయాలని అన్నారు. ఆత్మవిశ్వాసం, సంకల్పం, కష్టపడి పనిచేసే తత్వంతో ఎలాంటి సవాళ్లనైనా అధిగమించి సమాజానికి, దేశానికి అర్థవంతమైన సేవ చేయగలరని పేర్కొన్నారు. అమరావతిలోని అమృత విశ్వవిద్యాపీఠం రెండో స్నాతకోత్సవానికి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ విద్య, సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, రియల్‌టైమ్ గవర్నెన్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అతిథి గౌరవంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొత్తం 319 మంది విద్యార్థులు పట్టాలు అందుకున్నారు. వీరిలో 280 మంది బీటెక్, 39 మంది ఎంబీఏ విద్యార్థులు ఉన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పతకాలు, విద్యా పతకాలు, ధ్రువపత్రాలను అందజేశారు. విశ్వవిద్యాలయ




ఉన్నతాధికారులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, ఆహ్వానిత అతిథులు కార్యక్రమంలో పాల్గొన్నారు.పట్టాలు అందుకున్న విద్యార్థులను ఉద్దేశించి మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. స్నాతకోత్సవం విద్యకు ముగింపు కాదని, కుటుంబం, సమాజం, దేశం పట్ల మరింత పెద్ద బాధ్యతకు ఇది ఆరంభమని అన్నారు. అమృత విశ్వవిద్యాపీఠం విద్యార్థులకు ఆలోచించడం, నాయకత్వం వహించడం మాత్రమే కాకుండా.. కరుణ, నిజాయతీతో సేవ చేయడం కూడా నేర్పుతోందని చెప్పారు. అమరావతి ప్రాంగణం విద్య, ఉద్యోగ నియామకాలు, పరిశోధన రంగాల్లో సాధించిన పురోగతిని రెండో స్నాతకోత్సవం సందర్భంగా వివరించారు. ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ తదితర సంస్థలు సహా 22కుపైగా సంస్థలు నియామకాల్లో పాల్గొన్నాయి. ప్రాంగణంలో విద్యార్థుల పరిశోధనలకు సంబంధించి 150 పరిశోధనా ప్రచురణలు, అధ్యాపకుల నుంచి 652 పరిశోధనా ప్రచురణలు వెలువడ్డాయి. 10 పేటెంట్లు నమోదయ్యాయి. అమృత విశ్వవిద్యాపీఠం ప్రముఖ బహుళశాఖల పరిశోధన ఆధారిత ప్రైవేటు విశ్వవిద్యాలయం. జాతీయ అంచనా, గుర్తింపు మండలి నుంచి అత్యున్నత ఏ౦౦ గ్రేడ్ గుర్తింపు పొందింది. ప్రపంచ వ్యాప్తంగా పేరొందిన మానవతావాది శ్రీమాత అమృతానందమయి దేవి 'అమ్మ' స్థాపించిన ఈ విశ్వవిద్యాలయం 'జీవితానికి విద్య', 'కరుణ ఆధారిత పరిశోధన' అనే ప్రత్యేక లక్ష్యాలతో పనిచేస్తోంది. అమరావతి, అమృతపురి, బెంగళూరు, చెన్నై, కోయంబత్తూరు, ఢిల్లీ జాతీయ రాజధాని ప్రాంతం (ఫరీదాబాద్), హరిద్వార్, కొచ్చి, మైసూరు, నాగర్‌కోయిల్‌లోని 10 ప్రాంగణాల్లో విశ్వవిద్యాలయం కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 19 అనుబంధ పాఠశాలల ద్వారా 2,000 మందికిపైగా అధ్యాపకుల మార్గదర్శకత్వంలో 30,000 మందికిపైగా విద్యార్థులకు విద్య అందిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ విశ్వవిద్యాలయాలతో 180కుపైగా అంతర్జాతీయ భాగస్వామ్యాలను అమృత విశ్వవిద్యాపీఠం ఏర్పాటు చేసుకుంది. జాతీయ సంస్థాగత ర్యాంకింగ్ చట్రం--2025 విశ్వవిద్యాలయాల విభాగంలో 8వ ర్యాంకు, వైద్య విభాగంలో 9వ ర్యాంకు సాధించింది. సామాజిక, సుస్థిర అభివృద్ధికి చేస్తున్న కృషికి గుర్తింపుగా 2026 టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ సస్టెయినబిలిటీ ఇంపాక్ట్ ర్యాంకింగ్స్‌లో ప్రపంచంలోని 40 అత్యుత్తమ సంస్థల్లో స్థానం సంపాదించింది.

# 3వ రోజు కొనసాగిన వైఎస్సార్సీపి రిలే నిరాహార దీక్ష



రైల్వేకోడూరు, ఆగస్టు 08, మనం న్యూస్: తిరుపతి జిల్లా రైల్వే కోడూరు పట్టణంలోని స్థానిక గాంధీ విగ్రహం వద్ద రైల్వేకోడూరు నియోజకవర్గ వైసిపి పార్టీ కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ అక్రమాలపై చేపట్టిన రిలే నిరాహార దీక్ష మూడవరోజు ఓబులవారిపల్లి మండల వైసిపి కన్వీనర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, పుల్లంపేట వైయస్సార్సీపీ కన్వీనర్ ముస్తాక్, మరియు రాయలసీమ జోన్ వైసీపీ బూత్ కమిటీ అధ్యక్షులు, డిఆర్‌యు సి సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి, వైసిపి రాష్ట్రమైనార్టీ కార్యదర్శి సుంకేసుల రఫీ లు మూడవరోజు రిలే నిరాహార క్షలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా దీక్షా శిబిరంలో కూర్చున్న వైసిపినాయకులు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా వైఎస్‌ఆ ర్సిపి మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ ఉద్యోగాల నియామకాల్లో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అక్రమాలు, నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయా నికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టామని,

**లక్షలాది ఉద్యోగాల పేరిట నిరుద్యోగులకు మోసం**

సంవత్సరానికి 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, కేవలం 16 వేల డిఎస్‌సి పోస్టులకే పరిమితమైందని విమర్శించారు. ఇందులో కూడా దాదాపు 400 పోస్టులను ఎటువంటి అర్హతలు లేకుండా, కేవలం నారా లోకేష్ పాదయాత్రలో పాల్గొన్నారనే కారణంతో అడ్డగోలుగా కట్టబెట్టారని ఆరోపించారు.

**సిబిఐ విచారణకు ఎందుకు భయం?**

గతంలో నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంలో దేశవ్యాప్తంగా కోట్లాది మంది యువత రోడ్డుపైకి వచ్చి పోరాటం చేసినప్పుడు కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదని గుర్తుచేశారు. ఇప్పుడు రాష్ట్రంలో జరిగిన ఉద్యోగాల భర్తీ అక్రమాలపై ప్రభుత్వం నిర్భయంగా సిబిఐ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎలాంటి ఆరోపణలు వచ్చినా స్వయంగా అసెంబ్లీలోనే సిబిఐ విచారణకు ఆదేశించే ధైర్యం చూపారు. కానీ 40 ఏళ్ల అనుభవం ఉందని చెప్పుకునే ముఖ్యమంత్రి చంద్రబాబు కి ఆ ధైర్యం ఎందుకు లేదు అని ప్రశ్నించారు. కేవలం నారా లోకేష్‌ను కాపాడుకోవడానికే సిబిఐ విచారణకు వెనుకాడుతున్నారు అని,

**పారదర్శకతకు వైఎస్ జగన్ పాలనే నిదర్శనం**

వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పారదర్శకంగా 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశారని, ఎలాంటి లీకేజీలు, అవకతవకలకు తావు లేకుండా నియామకాలు చేపట్టారని స్పష్టం చేశారు. కేవ లం 16 వేల పోస్టులను కూడా పారదర్శకంగా భర్తీ చేయ లేక కూటమి ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు.

రాబోయే రోజుల్లో జరిగే ఉద్యోగ ప్రకటనలు, నియామకాలైనా పారదర్శకంగా జరగాలంటే తక్షణమే ప్రస్తుత అక్రమాలపై సిబిఐ ఎంక్వైరీ వేయాలని, లేనిపక్షంలో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ప్రభుత్వ మెడలు వంచుతామని నాయకులు హెచ్చరించారు. అనంతరం దీక్ష శబిరిలో కూర్చున్న వైఎస్ఆర్సిపి నాయకులకు నిమ్మరసం ఇచ్చి చిట్వేల్ వైఎస్ఆర్సిపి కన్వీనర్ చెవు శ్రీనివాసరెడ్డి దీక్ష విరిమింపజేశారు. దీక్ష శిబిరము ను నియోజకవర్గ పరిశీలకులు సహదేవరెడ్డి సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ప్రచార కార్యదర్శి సి డి నాగేంద్ర, టంగుటూరి కృష్ణారెడ్డి, ఎంపీటీసీ దుర్గాప్రసాద్, మారే సుకుమార్,మాదినేని వెంకటరెడ్డి,కొమ్మురు నారాయణరెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, రామ్నాథ్,మాజీ ఎంపీటీసీ ఖలీల్ భాష, జడ్పిటిసి రమణ, జయకృష్ణ రెడ్డి, జడ్పీటీసీ రత్నమ్మ, జిల్లా కోఆప్షన్ సభ్యుడు అన్వర్ భాష, పట్టణ అధ్యక్షుడు సీహెచ్ రమేష్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు, గునిశెట్టి రమేష్, మాజీ సర్పంచ్ రామకృష్ణ, బుడిగి శివయ్యతో పాటు పార్టీ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్త మాధవరం/.... గ్రామాల్లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం - ప్రజా సమస్యలపై చమర్తి ఆరా





ఒంటిమిట్ట ఆగస్టు 8(మనం న్యూస్) : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పారదర్శకంగా పాలన అందిస్తూ,సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తుందని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శనివారం ఒంటిమిట్ట మండలం/ కొత్త మాధవరం గ్రామం నందు పర్యటిస్తూ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి "ఇంటింటికి – తెలుగుదేశం" కార్యక్రమాన్ని చమర్తి జగన్ మోహన్ రాజు నిర్వహించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జగన్ మోహన్ రాజు సూచించారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమా లను ప్రజలకు చేరవేసే లక్ష్యంతో గ్రామాల్లో విస్తృతంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చమర్తి తెలియజేశారు. అంతకుముందు ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి ప్రభుత్వ పాలనపై అవగాహన కల్పించడంతోపాటు, స్థానిక సమస్యలను,ప్రజల అభిప్రా యాలను చమర్తి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా గ్రామస్థులు తాగునీరు,రహదారులు,పారిశుధ్యం తదితర స్థానిక సమస్యలను చమర్తి దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే వాటిని సంబంధిత అధికారులు త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేస్తామని జగన్ మోహన్ రాజు గారు హామీ ఇచ్చారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ వారి సూచనలను నమోదు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఒంటిమిట్ట రాజంపేట ప్రాంతాలకు చెందిన పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆలయ అధికారులకు నిబంధనలు వర్తించవా?



రాజంపేట ఆగస్టు 8(మనం న్యూస్)

తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగులుగా పనిచేస్తున్న అధికారులకు టిటిడి కొన్ని నిబంధనలను విధించి వాటిని తూచా తప్పకుండా పాటించాలని పదేపదే హెచ్చరిస్తూ ఉంటుంది. అయినప్పటికీ తాళ్లపాక ఆలయాల అధికారులకు ఆ నిబంధనలు ఏమి వర్తించినట్టుగా ప్రవర్తిస్తున్నారు. ఇటీవల అన్నమాచార్యుల ఆరాధ్య దైవాలు అయిన కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అన్నమయ్య జన్మస్థలి తాళ్లపాక గ్రామంలో టిటిడి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ప్రధాన ఘట్టాలైన ఆర్జిత కళ్యాణోత్సవం, పుష్పయాగం, చక్ర స్నానం, ధ్వజారోహణం, ధ్వజా అవరోహణం గరుడసేవ తదితర కార్యక్రమాలను టిటిడి పకడ్బందీగా నిర్వహిస్తుంది. అయితే కళ్యాణం పుష్పయాగం కార్యక్రమాలకు టీటీడీ అధికారులతో పాటు తాళ్లపాక ఆలయ అధికారులు టిడిపి రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్ మోహన్ రాజు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, జనసేన రాజంపేట పార్లమెంట్ నాయకులు ఎల్లటూరు శ్రీనివాసరాజు,ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డిలు కళ్యాణోత్సవానికి హాజరు అయ్యారు. అయితే తాళ్లపాక ఆలయాల సూపర్టెండెంట్ హనుమంతయ్య, ఏఈఓ రవి, తాళ్లపాక ఆలయ అధికారులు బాలాజీ వినోద్ లు వైసిపి ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డిని వేదిక పైకి తీసుకువెళ్లి హారతి ఇచ్చి ఆశీర్వచనం చేశారు, తర్వాత అధికారంలో ఉన్న కూటమి పార్టీ నేతలైన చమర్తి జగన్మోహన్ రాజు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శ నాగోతు రమేష్ నాయుడు, జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాస్ రాజులను వేదిక పైకి తీసుకు వెళ్లకుండా టీటీడీ సెక్యూరిటీతో అడ్డుకొని భక్తులతో పాటు కింద కూర్చోబెట్టి వైసీపీకి వత్తాసు పలికారు. దీంతో కొందరు భక్తులు, గ్రామస్తులు టీటీడీ అధికారులను ప్రశ్నించగా ససేమిరా అన్నారు. కళ్యాణం ముగిసిన తర్వాత భక్తులతో పాటు వీరిని పైకి రమ్మని ప్రసాదాలు అందజేశారు. పుష్పయాగం కార్యక్రమానికి ,శ్రీశైలం ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు హాజరవుతారని ముందుగా ఆలయ అధికారులైన బాలాజీకి సమాచారం అందించినప్పటికీ ఆయనను అధిక పైకి తీసుకెళ్లే ప్రసక్తే లేదని తగేసి చెప్పారు. దీంతో తాళ్లపాక గ్రామస్తులు ఈ విషయాన్ని డిప్యూటీవో ప్రశాంతి దృష్టికి తీసుకువెళ్లి శ్రీశైలం చైర్మన్ ను ఇకపైకి అనుమతించాలని రిక్వెస్ట్ చేశారు. దీంతో డిప్యూటీవో ప్రశాంతి తాళ్లపాక ఆలయ అధికారులకు వెంటనే ఫోన్ చేసి శ్రీశైలం చైర్మన్ వస్తున్నారని ఆయనను రిసీవ్ చేసుకుని వేదిక పైకి తీసుకెళ్లి ప్రసాదాలు అందజేసి మంచిగా పంపించాలని సూచించారు. అయినప్పటికీ ఆలయ అధికారులు హనుమంతయ్య, బాలాజీ వినోద్ లు పుష్ప యాగానికి హాజరైన శ్రీశైలం చైర్మన్ రమేష్ నాయుడుని కనీసం పలకరించకుండా వేదిక పైకి తీసుకెళ్లకుండా ఆయనకు ప్రసాదాలు ఇచ్చే సమయంలో కూడా ఆయన వద్దకు రాకుండా పట్టి పట్టినట్లు వ్యవహరించారు. అంతటితో ఆగకుండా ఆలయ అధికారులు బాలాజీ వినోద్ లు చక్ర స్నానం కార్యక్రమానికి ఏకంగా జీన్స్ ప్యాంట్లు ధరించి వేదిక పైకి వచ్చి ఒకరిపై మరొకరు వసంతాలు పోసుకుంటూ భక్తులను పట్టించుకోకుండా తనదైన శైలిలో హల్చల్ చేశారు. ఈవిషయంపై గ్రామస్తులు టిటిడి అధికారులకు ఫిర్యాదు చేయడంతో డిప్యూటీవో ప్రశాంతి శుక్రవారం రాత్రి తాళ్లపాక గ్రామానికి చేరుకుని ఆలయ అర్చకులను టిటిడి అధికారులను విచారించి నివేదికలను టిటిడి ఉన్నత అధికారులకు అందజేశారు. నిబంధనలు తుంగలోకి తొక్కి ఇష్టానుసారంగా ప్రవర్తించిన తాళ్లపాక ఆలయ అధికారులపై టీటీడీ అధికారులు ఎలాంటి చర్యలు చేపడతారో వేచి చూడాల్సి ఉంది.



# ఒంటిమిట్ట సీతారాముల వారికి సారె అందజేత

ఒంటిమిట్ట ఆగస్టు 8 (మనం న్యూస్) : రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట శ్రీ సీతారామ స్వామి వారికి ఆషాడమాసం ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని సారె అందజేశారు. గుంటూరు జిల్లా కు చెందిన శ్రీ వెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నమయ్య సేవకులు గుంటూరు శివశక్తి పారాయణి గురువు జయలక్ష్మి వారి బృందం సుమారు 60 మంది సేవకులతో కలిసి శనివారం స్వామి వారికి అందజేశారు ముందుగా వారు శ్రీమన్నారాయణీయమ్ పటనం చేశారు. ఆలయ ప్రాంగణంలో కోలాటాల నిర్వహించారు. అనంతరం ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి సారె స్వామి అమ్మవార్లకు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా కోఆర్డినేటర్ అంకిరెడ్డిపల్లి రమాదేవి,గుంటూరు, కనిగిరి సేవకులు పాల్గొన్నారు

# రహదారికి అడ్డంగా ఉన్న దుకాణాలు తొలగించండి

సీఐ వెంకటేశ్వర్లు



సిద్ధవటం ఆగస్టు 8(మనం న్యూస్) : రహదారికి ఇరువైపుల ఉన్న అడ్డంకులు తొలగించాలని దుకాణదారులు యజమానులకు సిఐ వెంకటేశ్వర్లు సూచించారు మండలంలోని భాకరాపేట, మాధవరం గ్రామాలలో శనివారం సాయంత్రం రహదారికి ఇరువైపులా ఉన్న దుకాణాలు తొలగింపు చేసుకోవాలని దుకాణదారులు యజమానులకు సిఐ వెంకటేశ్వర్లు సూచించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రహదారికి అడ్డంగా ఉన్న దుకాణాల వల్ల వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని దీనివల్ల ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందని సూచించారు ట్రాఫిక్ సమస్యలు తెలుసుకుంటా దుకాణదారుల యజమానులు తగు ఏర్పాట్లు చేసుకోవాలని హైవే రోడ్ లో డాబా హోటల్లో యజమానులు రాత్రి 10 గంటలకు మూసివేయాలని లేనిపక్షంలో కఠినమైన నిర్ణయం తీసుకుంటామని హెచ్చరించారు కొంతమంది ద్విచక్ర వాహనదారులు కిరాణా షాపుల వద్ద వాహనాలు నిలుపుదల చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియంత్రణ పాటించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సుబ్బరామచంద్ర స్థానిక పోలీసులు పాల్గొన్నారు

# అమెరికాలో రోడ్డు ప్రమాదం.. చిట్వేలి యువకుడు మృతి



చిట్వేలి ఆగస్టు 8 మనం న్యూస్ ప్రతినిధి: మండలంలోని జెట్టివారిపల్లికి చెందిన బుంగ టావుల దిలీప్‌కుమార్ అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం కోసం ఐదు నెలల క్రితమే దిలీప్‌కుమార్ అమెరికా వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మృతి చెందినట్లు సమాచారం అందింది. దిలీప్ కుమార్ మృతి వార్త తెలియడంతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. దిలీప్ కుమార్ మృతితో జెట్టివారిపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఒంటిమిట్ట కోదండ రామయ్య ఉచిత అన్నదాన సత్రానికి పోటెత్తిన భక్తులు

ఒంటిమిట్ట ఆగస్టు 8(మనం న్యూస్)

ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి దేవస్థానానికి శనివారం భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు గర్భాలయంలోని శ్రీ సీతారామ లక్ష్మణ స్వాములను దర్శనం చేసుకుని పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్వామివారి ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం రామాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన తిరుమల తిరుపతి దేవస్థానం ఉచిత అన్నదాన వితరణ కేంద్రానికి భక్తులు భారీ ఎత్తున తరలివచ్చి అన్నప్రసాదం స్వీకరించారు.



# నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 1న 'చలో ఢిల్లీ




**అన్ని రంగాల్లోనూ దేశం వెనుకడుగు**
**దేశరాజకీయాల్లోమార్పురావాలి**
**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ**

పుల్లంపేట ఆగస్టు 8 ( మనం న్యూస్)తిరుపతి జిల్లా ఓబులవారిపల్లె మండలంలో సిపిఐ మండల పార్టీ కార్యదర్శి చింతలపూ రి నాగమ్మ ఆధ్వర్యంలోమూడవ రోజు పాదయాత్ర బాల్రెడ్డిపల్లి హరిజనవాడ నుండి ప్రారంభమై బాలాజీ నగర్ ఎస్టి కాలనీ. శివాజీ నగర్ ఎస్టీ కాలనీ. తిరుగుడుపల్లి హరిజనవాడ. ఎర్రగుంట కోట గ్రామం. హరిజనవాడ. మూలపల్లి అరుంధతి వాడ. సున్న పరాలపల్లి. ఎద్దుల వారి పల్లి బీసీ కాలనీ. ఎద్దుల వారి పల్లి గ్రామం. అద్దిపల్లి గ్రామం. రాములమ్మ కాలవ ఎస్ టి కాలనీ వరకు పాదయాత్ర ముగింపు జరిగినదిఈ సందర్భంగా సిపిఐ పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ఎం జయరామయ్య. డిహెచ్పిఎస్ రైల్వే కోడూరు నియోజకవర్గం కార్యదర్శి కటారి గోపాల్ మాట్లాడుతూనరేంద్ర మోదీ ప్రభుత్వం ఏర్పడి 12 సంవత్సరాలు అయినా ఏ ఒక్క సమస్య పరిష్కారానికి నోచుకోకపోగా, ఎన్నికల్లో చేసిన ఒక్క వాగ్దానాన్ని అమలు చేయలేదన్నారు. అధికారంలోకి రాకముందు నోటికొచ్చిన హామీలిచ్చి...గద్దె నెక్కిన తర్వాత ప్రజల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. దేశరాజకీయాల్లో మార్పు రావాలి... ప్రజాస్వామిక విధానాలు అమలు చేయడంలో మార్పు రావాలన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసంమార్పురావాలి.మతోన్మాదాన్ని వ్యతిరేకించడంలో మార్పు రావాలి. రాజ్యాంగ హక్కులు పరిరక్షించడంలో మార్పు రావాలి. ఎన్నికల విధానంలో మార్పు రావాలి. ధరల పెరుగుదలను అరికట్టడంలో మార్పు రావాలి. ఆర్థిక విధానాల అమలులో మార్పు రావాలి. కష్టించి పని చేసే శ్రమ జీవుల జీవితాల్లో మార్పు రావాలి. ఇవన్నీ జరగాలంటే 12 ఏళ్లుగా ఢిల్లీ గద్దెపై కూర్చుని నియంతృత్వ విధానాలు అమలు చేస్తున్న బీజేపీని అధికారంనుంచిమార్చివేయాలని పేర్కొన్నారు. దేశంలో ఐదు లక్షల చిన్న, పెద్ద పరిశ్రమలు మూతపడి, ఉన్న ఉద్యోగాలు కూడా ఊడిపోయే పరిస్థితి ఉత్పన్నం అవుతూ ఉందని అన్నారు. దేశంలో సమస్యలు విపరీతంగా పెరిగి పోతున్నాయని, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నం టుతున్నాయని, బ్లాక్ మార్కెటింగ్ వ్యవస్థ విజృంభించి ప్రజలను దోచుకుంటోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజాస్వామ్య హక్కులు కాలరాస్తున్నారని, ప్రశ్నించే ప్రతి గొంతుకనుజైళ్లలోనిర్బంధిస్తున్నారని మండిపడ్డారు. కులాలు, మతాలు, జాతుల మధ్య తగువులు పెట్టి దేశాన్ని భ్రష్టుపట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. మహిళలకు రక్షణ కల్పిస్తామని మహిళల వరకు పసిపిల్లల నుంచి మహిళల వరకు వారిపైన అత్యాచారాలు జరుగుతు న్నాయని, మహిళల రక్షణకు సంబంధించినట్లలో ఏ ఒక్క అంశంలో కూడా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కాపాడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. , నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, బ్లాక్ మార్కెటింగ్ వ్యవస్థ విజృంభించి ప్రజలను దోచుకుంటోందని మండిపడ్డారు. సెప్టెంబర్ 1న ఢిల్లీలో జరిగే 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిరైల్వే కోడూరు నియోజకవర్గం లో ప్రజలకు పిలుపునిచ్చారుఈకార్యక్రమంలో పాల్గొన్న వారు షేక్ హాజిమబి. వెంకటరమణ. రమణయ్య. ఏ గ్రామానికి పోయిన ఆ గ్రామ ప్రజలు ఎర్రజెండాను స్వాగతించినందుకు గ్రామాల ప్రజలకు సిపిఐ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలుపుతూ ఎల్లప్పుడూ ఈ ఎర్రజెండా పేద ప్రజలు సమస్యలు ఎక్కడుంటే అక్కడకి వచ్చి పేద ప్రజలను ఆదుకుంటామని పిల పిలవడం జరిగినది



## మనం ఫుడ్ బ్యాంక్ సేవా సంస్థ 6వ వార్షికోత్సవంలో పాల్గొన్న సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి ఆగస్టు 8(మనం న్యూస్) :రాయచోటి పట్టణం బస్టాండ్ రోడ్డులో నిర్వహించిన మనం ఫుడ్ బ్యాంక్ సేవా సంస్థ 6వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరై సంస్థ సభ్యులకు, నిర్వాహకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ప్రత్యేకంగా కరోనా మహమ్మారి సమయంలో మనం ఫుడ్ బ్యాంక్ సంస్థ అందించిన సేవలను ఆయన అభినందించారు. పేదలు, నిరుపేద కుటుంబాలకు అన్నదానం, వైద్య సహాయం, దుస్తుల పంపిణీ, అంబులెన్స్ సేవలు,కంటి ఆపరేషన్లు తదితర అనేక సేవలను అందిస్తూ, ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచిన సంస్థ సేవలు అభినందనీయమన్నారు. మనం ఫుడ్ బ్యాంక్ సేవా సంస్థను స్థాపించి సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న యోగాంజులురెడ్డికి, సంస్థ సభ్యులకు ప్రత్యేక అభినందనలు మరియు ధన్యవాదాలు తెలిపారు. అవసరంలో ఉన్న పేద ప్రజలకు సహాయం చేయడంలో సంస్థ చేస్తున్న కృషికి తన పూర్తి సహకారం ఉంటుందని, మనం సంస్థకు ఎలాంటి అవసరం వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ప్రసాద్ బాబు హామీ ఇచ్చారు. అనంతరం సంస్థ నిర్వాహకులు, సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు ని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మానవత్వమే మహోన్నతమైన సేవ...ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన సేవా స్ఫూర్తి! మనం ఫుడ్ బ్యాంక్ సేవా సంస్థ మరెన్నో సంవత్సరాలు ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ సమాజానికి మరింతగా సేవలందించాలని ఆకాంక్షిస్తున్నాము.

# సిసిటివి నిఘాతో 20 నిమిషాల్లో రూ.10 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాల బ్యాగ్‌ను గుర్తించి బాధితురాలికి అప్పగించిన రాయచోటి అర్బన్ పోలీసులు






రాయచోటి మనం న్యూస్ ఆగస్టు 8:రాయచోటి టౌన్, కొత్తపల్లి కరిమియా మసీదు వీధికి చెందిన షేక్ మెహరాజ్, భర్త ఆరిఫుల్లా, ఈ రోజు మధ్యాహ్నం సుమారు 12:30 గంటల సమయంలో ఆటోలో ప్రయాణిస్తూ, తన వద్ద ఉన్న సుమారు 6 తులాల బంగారు ఆభరణాలు మరియు 30 తులాల వెండి ఆభరణాలు కలిగిన బ్యాగ్‌ను ఆటోలోనే మరిచిపోయి వెళ్లిపోయారు. అనంతరం బాధితురాలు వెంటనే రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకురాగా, పోలీసులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్పందించారు. సీసీటీవీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తూ, బాధితురాలు ప్రయాణించిన ఆటోను మరియు అది వెళ్లిన మార్గాన్ని గుర్తించే చర్యలు చేపట్టారు. పోలీసుల తక్షణ స్పందన, నిరంతర జజుం పర్యవేక్షణ ఫలితంగా కేవలం 20 నిమిషాల వ్యవధిలోనే బ్యాగ్‌ను గుర్తించి, అందులో ఉన్న సుమారు 6 తులాల బంగారు ఆభరణాలు, 30 తులాల వెండి ఆభరణాలు, మొత్తం విలువ సుమారు రూ.10 లక్షలు ఉన్న ఆభరణాలను సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు. అనంతరం సదరు బంగారు మరియు వెండి ఆభరణాలను రాయచోటి అర్బన్ పోలీస్ ఇన్స్పెక్టర్ బి.వి. చలపతి గారు మరియు ఎస్.ఐ. ఎం. విష్ణువర్ధన్ బాధితురాలు షేక్ మెహరాజ్‌కు సురక్షితంగా అప్పగించారు.ఈ సందర్భంగా బాధితురాలు పోలీసుల తక్షణ స్పందనకు, ప్రత్యేకించి జజుం కెమెరాల ద్వారా తన విలువైన ఆభరణాలను త్వరగా గుర్తించి తిరిగి అందించినందుకు రాయచోటి అర్బన్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

**గ్రామాల్లో జజుం కెమెరాల ఏర్పాటుకు పోలీసుల సూచన**

ఈ సంఘటన ద్వారా జజుం కెమెరాల ప్రాధాన్యత మరోసారి స్పష్టమైందని రాయచోటి అర్బన్ పోలీసులు తెలిపారు. నేరాల నియంత్రణ, నేరస్తుల గుర్తింపు, అనుమానాస్పద వ్యక్తులు మరియు వాహనాల కదలికలను గుర్తించారు.

## తత్కాల్ టికెట్ దొరకలేదా? ఈ ఆప్షన్‌తో కన్ఫర్మ్ సీటు మీ సొంతం!



తత్కాల్ టికెట్ దొరకలేదని ప్రయాణం ఆపేయాల్సిన అవసరం లేదు. రైల్వేలో 'కరెంట్ బుకింగ్' అనే మరో అవకాశం ఉంది. రిజర్వేషన్ చార్ట్ సిద్ధమైన తర్వాత ఖాళీగా ఉన్న సీట్లను ఇందులో బుక్ చేసుకోవచ్చు. ముఖ్యంగా తత్కాల్ ఛార్జీలు లేకుండానే సాధారణ టికెట్ ధరతోనే ప్రయాణికులు సీటు పొందొచ్చు. రైలు బయలుదేరే ముందు తొలి రిజర్వేషన్ చార్ట్ సిద్ధమవుతుంది. సాధారణంగా ఇది ప్రయాణ సమయానికి నాలుగు గంటల ముందు తయారవుతుంది. ఆ తర్వాత ఖాళీగా ఉన్న సీట్లను 'కరెంట్ బుకింగ్'లో చూపిస్తారు. రైలు బయలుదేరడానికి కొన్ని నిమిషాల ముందు వరకు ఈ సీట్లను బుక్ చేసుకునే అవకాశం ఉంటుంది. అయితే రైలు, మార్గాన్ని బట్టి సమయాల్లో మార్పులు ఉండొచ్చు. ఈ టికెట్లు వెయిటింగ్ లిస్ట్ లేదా ఆర్ఏసీ కింద ఉండవు. బుక్ చేసుకున్న వెంటనే కన్ఫర్మ్ టికెట్ లభిస్తుంది. దీనికి తత్కాల్, ప్రీమియం తత్కాల్ అదనపు ఛార్జీలు ఉండవు. కొన్ని రైళ్లలో ఖాళీ సీట్లపై 10 నుంచి 30 శాతం వరకు తగ్గింపు కూడా లభించే అవకాశం ఉంది. అయితే ఈ టికెట్లను రద్దు చేస్తే సాధారణంగా డబ్బు తిరిగి రాదు. అందుకే ప్రయాణం ఖరారైన తర్వాతే బుక్ చేసుకోవడం మంచిది.ఖాళీ సీట్లను ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, యాప్‌లోని 'జష్ట్రుతీం ఋఝుత్' ఆప్షన్‌లో చూడొచ్చు. రైలు నంబర్, ప్రయాణ తేదీ నమోదు చేస్తే ఖాళీగా ఉన్న కోచ్‌లు, సీట్ల వివరాలు కనిపిస్తాయి. నచ్చిన సీటు అందుబాటులో ఉంటే అక్కడే బుక్ చేసుకోవచ్చు.

# వైద్య రంగంలో విప్లవం.. జీవకణాలను లైవ్‌గా చూసే టెక్నాలజీ!

**క్యాన్సర్ పరిశోధనలో విప్లవాత్మక మార్పునకు సిద్ధం**
**సజీవ కణాలను నిరంతరం పర్యవేక్షించే కొత్త టెక్నాలజీ**
**డ్రగ్ డిస్కవరీ, చికిత్స విధానాలను ఇది మార్చేస్తుందన్న నిపుణులు**
**ఈ టెక్నాలజీని అభివృద్ధి చేసిన భారత సంతతికి చెందిన పరిమితా మిశ్రా కంపెనీ**
**భారత్‌లో పెరుగుతున్న క్యాన్సర్ కేసుల నేపథ్యంలో దీనికి ప్రాధాన్యత**



వైద్య రంగంలో, ముఖ్యంగా క్యాన్సర్ పరిశోధన, డ్రగ్ డిస్కవరీ, ప్రిసిషన్ మెడిసిన్ వంటి విభాగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చే సరికొత్త టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. సజీవంగా ఉన్న కణాలను నిరంతరం పరిశీలించేందుకు వీలు కల్పించే ఒక ప్రత్యేక ప్లాట్‌ఫామ్ ఇది. ఈ టెక్నాలజీ ద్వారా క్యాన్సర్ చికిత్స విధానాల్లో కీలక పురోగతి సాధించవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. సాధారణంగా ప్రయోగశాలల్లో కణాలను పరిశీలించాలంటే వాటికి రంగులు వేయడం, వాటిని నిర్జీవంగా మార్చడం లేదా విచ్ఛిన్నం చేయడం వంటి పద్ధతులు పాటిస్తారు. కానీ, ఈ కొత్త ప్లాట్‌ఫామ్‌తో ఆ అవసరం లేకుండా, కణాలు తమ సహజ స్థితిలో ఉన్నప్పుడే వాటి ప్రవర్తనను, మార్పులను ఎప్పటికప్పుడు గమనించవచ్చు. దీనివల్ల కణాల మీద ఔషధాల ప్రభావాన్ని మరింత కచ్చితత్వంతో అంచనా వేయవచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భారత సంతతికి చెందిన బయోటెక్ ఆంట్రప్రెన్యూర్, శాన్‌ఫ్రాన్సిస్కోకు చెందిన ప్రెసిజెనెటిక్స్ (ృతీవవఱఝస్త్రవఅవ్‌ఱఝం) సీఈఓ పరిమితా మిశ్రా ఈ ప్లాట్‌ఫామ్‌ను అభివృద్ధి చేశారు. ఆమె మాట్లాడుతూ.. "నిర్జీవ కణాలపై చేసే 'జీవసంబంధ శవపరీక్షల'పై ఆధారపడకుండా, సజీవ కణాల ప్రవర్తనను నిరంతరం కొలవడం ద్వారా గతంలో కనిపెట్టలేని ఎన్నో కొత్త విషయాలు తెలుసుకోవచ్చు" అని వివరించారు. ఇది కేవలం క్యాన్సర్‌కే కాకుండా ఇమ్యునాలజీ, న్యూరోసైన్స్, అరుదైన వ్యాధులు వంటి అనేక రంగాలకు ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు.

న్యూఢిల్లీలోని సర్ గంగారామ్ హాస్పిటల్ మెడికల్ ఆంకాలజీ విభాగాధిపతి డాక్టర్ శ్యామ్ అగర్వాల్ కూడా ఈ టెక్నాలజీ ప్రాముఖ్యతను వివరించారు. "ఔషధాలకు కణాలు ఎలా స్పందిస్తున్నాయో నిజ సమయంలో గమనించడం వల్ల పరిశోధనలు వేగవంతమవుతాయి. ప్రీ-క్లినికల్ దశలోనే సరైన మందులను గుర్తించడం సులభమవుతుంది. కాంప్రహెన్సివ్ జీనోమ్ ప్రొఫైలింగ్ (సీజీపీ), మినిమల్ రెసిడ్యువల్ డిసీజ్ డిటెక్షన్ (ఎంఆర్‌డీ) వంటి విధానాలతో క్యాన్సర్ రోగులకు మరింత మెరుగైన వ్యక్తిగత చికిత్స అందించవచ్చు" అని ఆయన అన్నారు.

ప్రస్తుతం క్యాన్సర్ ఔషధాల అభివృద్ధిలో చాలా మందులు క్లినికల్ ట్రయల్స్ దశలో విఫలమవుతున్నాయి. ప్రయోగశాలల్లో ఉన్న పాత నమూనాలు, సజీవ కణాల సంక్లిష్ట ప్రవర్తనను పూర్తిగా అంచనా వేయలేకపోవడమే దీనికి ప్రధాన కారణమని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో, అంతర్జాతీయ క్యాన్సర్ పరిశోధన ఏజెన్సీ (ఐఏఆర్‌సీ) ప్రకారం 2022లో భారత్‌లో 14 లక్షల కొత్త కేసులు నమోదైన వేళ, రాబోయే దశాబ్దంలో ఈ సంఖ్య మరింత పెరుగుతుందని ఐసీఎంఆర్ అంచనా వేస్తున్న తరుణంలో ఈ కొత్త టెక్నాలజీ సరికొత్త ఆశలు రేపుతోంది.